మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 01-08-2025 | సంపుటి : 14 | సంచిక :56 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Friday | 01-08-2025 | Volume :14 | Issue:56 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## కేంద్ర కేబినెట్ భేటీలో తీసుకున్న ఆరు కీలక నిర్ణయాలు ఇవే..



ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఆరు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నాలుగు రైల్వే ప్రాజెక్ట్‌లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ అన్ని చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వ్యవసాయ రంగానికి గత పదేళ్లలో 9 లక్షల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు %చీజణజ%కి భారీగా నిధులు కేటాయించారు. నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ..%చీజణజ%కి కు రూ.2 వేల కోట్లు ఆర్థిక సాయాన్ని ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రాంట్-ఇన్-ఎయిడ్ కింద నాలుగేళ్లపాటు దీన్ని అందిస్తారు. రుణాల కింద మరిన్ని నిధులు సమకూర్చుకోవడానికి ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో 8.25లక్షలకు పైగా ఉన్న సహకార సంఘాల్లోని 29 కోట్ల మంది సభ్యులకు ఈ కార్పొరేషన్ రుణాలు అందిస్తుంది. వీరిలో 94శాతం మంది రైతులే ఉన్నారు. కేంద్రం అందించే ఈ ఆర్థిక సాయం ద్వారా అదనంగా మరో రూ.20వేల కోట్ల రుణాలను ఎన్‌సీడీసీ సమకూర్చుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎన్‌సీడీసీ రుణ రికవరీ రేటు 99.8శాతంగా ఉండగా.. సున్నా ఎన్‌పీఏ ఉన్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. పీఎం కిసాన్ సంపద యోజనకు రూ.6520 కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా 100 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. యూపీ లోని ఇటార్సీ నుంచి నాగ్‌పూర్ వరకు కొత్త హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. శంభాజీ నగర్-పర్బనీ మధ్య రైల్వే డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.



## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

# మరో డిస్కం ఏర్పాటు

తెలంగాణలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. విద్యుత్ విభాగం ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ ఉండగా.. మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని.. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహజ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని.. దీనికి రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని సీఎం తెలిపారు.

కొత్త డిస్కం ఏర్పాటు వల్ల ఇప్పుడున్న విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరు మెరుగుపడి.. జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందన్నారు. డిస్కంల పునర్‌వ్యవస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న అప్పులభారం తగ్గించాలని సూచించారు. అప్పులపై పది శాతం వరకు వడ్డీలు చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయని తెలిపారు. తక్కువ వడ్డీలు ఉండేలా రుణాలను రీస్ట్రక్చర్ చేసుకునేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ సంస్థల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు సీఎం. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం అనువైన భవనాలను గుర్తించే బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లాల వారీగా కలెక్టర్లు అనువైన భవనాలను యుద్ధప్రాతిపదికన గుర్తించాలని చెప్పారు సీఎం. దీని కోసం ఆర్అండ్‌బీ శాఖతో సమన్వయం చేసుకుని రాష్ట్ర సచివాలయానికి సౌర విద్యుత్ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండాకాలంలో సచివాలయంలో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారిన నేపథ్యంలో వాహనాల పార్కింగ్‌నకు అనువుగా సోలార్ రూఫ్‌టాప్ షెడ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందిర సోలార్ గిరి జల వికాసం పథకం రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ఏరియాల్లో అమలు చేయాలని నిర్దేశించారు. వచ్చే మూడేళ్లలో 2 లక్షల 10 వేల మంది ఎస్టీ రైతులకు ఈ పథకం వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించి లక్ష్యాన్ని చేరుకోవాలన్న సూచించారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు..



హైదరాబాద్, జులై 31: తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చారు సీజేఐ గవాయ్. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు.

కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన తీర్పు రిజర్వ్ చేశారు జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వివరాలు..

'పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలి. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉంది. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు

2 లో

## రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే మాట మీద నిలబడాలి:



హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఇది ఓ చారిత్రాత్మక తీర్పు అని అభివర్ణించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి ధన్యవాదాలు తెలిపారు.కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు నిరూపించిందని కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా పాంచ్ న్యాయం పేరుతో పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీచెప్పారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే తాను చెప్పిన నీతులకు కట్టుబడి ఉండాలని సవాల్ విసిరారు కేటీఆర్. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ

2 లో

## మాపై తోస్తే ఎట్లా

భద్రాచలం/ఇల్లెందు రూరల్/ పాల్వంచ, ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన పాపాన్ని తమ మీదకు తోస్తే ఎట్లా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ప్రశ్నించారు. విభజన సమయంలో ఏపీలోకి వెళ్లిన కొన్ని ప్రాంతాల విషయంలో

2 లో



## ట్రంప్ చెప్పింది నిజమే.. అది మోదీకి తప్ప అందరికీ తెలుసు..

ట్రంప్ టారీఫ్ చర్చనీయాంశంగా మారింది. భారత్‌పై 25శాతం సుంకాలు విధిస్తూ అమెరికా ప్రెసిడెంట్ సంచలనం నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ఇండియా ఆర్థికవ్యవస్థ చచ్చిపోయిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు విమర్శలకు తావిస్తోంది. ఇదే సమయంలో కేంద్రంపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ట్రంప్ అన్నది కరెక్టేనని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. భారత్.. రష్యాతో ఎటువంటి ఒప్పందాలు చేసుకున్నా నాకు అవసరం లేదు. ఆయా దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను మొత్తం కూల్చేసుకున్నా నాకు పట్టింపు లేదని ట్రంప్ అన్నారు. అయితే ట్రంప్ అన్నది వాస్తవమేనని.. ఈ విషయం ప్రధాని మోదీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌లకు తప్ప ప్రపంచంలోని అందరికీ తెలుసన్నారు. ట్రంప్ ఈ నిజాన్ని చెప్పినందుకు సంతోషంగా ఉందన్నారు. బీజేపీ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆర్థిక , రక్షణ, విదేశాంగ విధానాలను బీజేపీ నాశనం చేసిందన్నారు. మోదీ కేవలం

2 లో



# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారు.' అని తీర్పులో స్పష్టం చేసిన ధర్మాసనం.

'స్పీకర్ అలా వ్యవహరిస్తూనే రాజ్యాంగపరమైన రక్షణని పొందలేరు. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ నోటీసు జారీ చేయడం దురదృష్టకరం. 'ఆపరేషన్ సక్సెస్– పేషెంట్ డైడ్' అన్న సూత్రం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు' అని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే మాట మీద నిలబడాలి:

మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదన్నారు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఇవాళ(గురువారం) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ పిటిషన్లపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. ఏళ్ల తరబడి పిటిషన్లను పెండింగ్‌లో పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. తాజా తీర్పుతో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# మాపై తోస్తే ఎట్లా

ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పటి కేంద్ర సర్కారు, తెలంగాణ ఆవిర్భవిస్తున్న సమయంలో బీఆర్ఎస్ తీసుకున్న నిర్ణయాలనే కేంద్రంలో తాము అధికారంలో వచ్చాక అమలు చేశాం అని చెప్పారు. అయితే భద్రాద్రి జిల్లా వాసుల మనోభావాలను గుర్తించి ఏపీలోకి వెళ్లిన ఆ ఐదు పంచాయతీలను వెనక్కి తీసుకొచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని, ఈ విషయాన్ని పార్టీ పరంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. బుధవారం కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సీతారామచంద్రస్వామిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం అక్కడ, ఇల్లెందు, పాల్వంచల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. రాష్ట్రంలో గతంలో అ?ధికారంలో ఉన్న పార్టీగానీ, ప్రస్తుత ప్రభుత్వం గానీ భద్రాద్రి ఆలయ అభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వమే రామాలయ అభివృద్ధికి ప్రసాద్ పథకంలో భాగంగా రూ.98 కోట్లు కేటాయించిందని, తొలి విడతలో రూ.43 కోట్లు విడుదల చేసిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే రీతిలో రామాలయాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. హిందూ ఆలయాలు, సంస్థలపై ఇటీవల దాడులు జరుగుతున్నాయని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రభుత్వం మాట్లాడేందుకు కూడా సాహసించడం లేదని.. ఇది మంచిపద్ధతి కాదని విమర్శించారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాద్రి ఆలయ భూముల ఆక్రమణను అడ్డుకునేందుకు వెళ్లిన అధికారులపై దాడి జరిగితే తొలుత తానే స్పందించానన్నారు. బీసీలకు 42౹ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ డ్రామాలాడుతోందని, గతంలో బీసీలకు 50% రిజర్వేషన్లు ఇస్తామని బీఆర్ఎస్ చెప్పిందని.. ఈ రెండు పార్టీలు బీసీలను మోసగించాయని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు 10౹ రిజర్వేషన్ ఇవ్వాలనే ప్రతిపాదనను బీజేపీ వ్యతిరేకిస్తోందని, కాంగ్రెసలోనే కొం తమంది అగ్రనాయకులు ఈ బీసీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన తీరు పాకిస్థాన్ కు మద్దతు పలుకుతున్నట్లుగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో 19నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని బీజేపీపట్ల సామాన్య ప్రజలు, మేధావులు కూడా అకర్షితులవుతున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ట్రంప్ చెప్పింది నిజమే.. అది మోదీకి తప్ప అందరికీ తెలుసు..

అదానీ కోసమే పనిచేస్తారని విమర్శించారు. అదానీకి సహాయం చేయడం కోసం దేశాన్ని పణంగా పెట్టారని మండిపడ్డారు. "భారత్ పాక్ యుద్ధం తన వల్లే ఆగిందని ట్రంప్ 32 సార్లు అన్నారు. 5 భారతీయ విమానాలు కూలిపోయాయని కూడా చెప్పారు. ఇప్పుడు ట్రంప్ 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాని మోదీ వీటన్నింటికీ ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారు" అని రాహుల్ ప్రశ్నించారు.

మోదీ పార్లమెంట్ ప్రసంగంలో ట్రంప్, చైనా పేర్లను ఎందుకు ప్రస్తావించలేదని రాహుల్ నిలదీశారు. ఓ వైపు పహల్గామ్ దాడికి పాల్పడిన పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌తో ట్రంప్ లంచ్ చేస్తే.. మోదీ మాత్రం గొప్ప విజయమంటూ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మోడీ అబద్ధాలు ఆపి.. దేశ ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీలు శశిథరూర్, రాజీవ్ శుక్లా ట్రంప్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆర్థికవ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని రాజీవ్ శుక్లా అన్నారు.

# నేరేడుచర్ల శ్రీ అంజలి స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ



**నమస్తే హైదరాబాద్):** శ్రావణమాస బోనాల పండుగను గురువారం నేరేడుచర్ల లోని శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు బోనం ఎత్తుకొని గ్రామ పుర వీదుల్లో డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. పాఠశాలలో అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి ఉపాధ్యాయులు షేక్ యాకుబ్, జానకి రాములు, నాగప్రసాద్, వీరాంజనేయులు, ఆదినారాయణ, జనార్ధన్, నాగరాజు, రవీందర్ రెడ్డి, నగేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్ ):** బుద్ధ భవన్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువు, కాప్రా, నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువు,పటేల్ కుంట చెరువుల సుందరీకరణ పూడిక తీత గురించి చర్చించడం జరిగింది.సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే వచ్చి అన్ని చెరువులు చూసి పనులు ప్రారంభిస్తానని ఆయన తెలిపారు. శుక్రవారం రామంతపూర్ చెరువుకి వచ్చి పరిశీలిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్ కాలేరు జై నవీన్, ఇంద్రయ్య , జెట్ట కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, రాంరెడ్డి, ఉపేందర్, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళీఅమ్మ ,ఈదమ్మ ఆలయాలలో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు



**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని మహంకాళీఅమ్మ ఈదమ్మ ఆలయాలలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు.



బోనాలను పురస్కరించుకొని గురువారం ఉదయాన్నే అమ్మవార్లను రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహంకాలమ్మ , ఈదమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ కు నిధులను మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## సంతోషం వ్యక్తం చేసిన మల్లాపూర్ డివిజన్ ప్రజానీకం




**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి సహకారం తో మల్లాపూర్ డివిజన్ లోని జనప్రియ టౌన్ షిప్, సూర్య నగర్ కాలనీ లోని బీటీ రోడ్ల మరమ్మతుల పనుల కోసం 65 లక్షలు విడుదల అయ్యాయి.ఖ"బస్తీ బాట"లో వెలువడిన సమస్యలకోసం నిరంతరం కృషి : నెమలి అనిల్ కుమార్ గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి జనప్రియ టౌన్ షిప్ వాసులు మరియు కాంగ్రెస్ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు




గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ బస్తి బాట కార్యక్రమం సమస్యల పరిష్కారం కోసం చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో జనప్రియ టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీజీ.సుదర్శన్,టి.శ్రీకాంత్ రెడ్డి,కె.రాజేష్,బెల్లం శ్రీనివాస్,కె.సాయి కిరణ్ గౌడ్,వి.శ్రీనివాస్,బాల్ రాజ్ గౌడ్,జోష్,మహేష్ నాయక్,ప్రభాకర్ రెడ్డి,ఫసియుద్దీన్,మని,పర్వతా లు,మల్లు,కె.సురేష్ గౌడ్,ఎం.జయంత్ గౌడ్,వంగవీటి ప్రిన్సు,గడ్డం వినీష్ యాదవ్,పాషా,వెంకట్,రాకేష్,నజ్మా,సోనీ,ఇష్రాత్ బాను,లక్ష్మి పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మ, ఈదమ్మ ఆలయాలలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు



**ఉప్పల్ జూలై 31 ( నమస్తే హైదరాబాద్):** మహంకాళి అమ్మవారి బోనాల పండుగను పురస్కరించుకొని ఉప్పల్ లోని మహంకాళి అమ్మ, ఈదమ్మ ఆలయాల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లే విధంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ఉప్పల్ ప్రజలపై ఉ ండేవిధంగా అమ్మవారి ఎల్లప్పుడూ ఉప్పల్ ప్రజలను కాపాడాలని ఆకాంక్షించారు.



అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ని శాలువాతో సత్కరించి, అర్చకులు వారిని ఆశీర్వదిస్తూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్ ,బంటి గౌడ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు





**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మహంకాళమ్మ బోనాల జాతర సందర్బంగా ఉప్పల్ డివిజన్ ఆద్యక్షులు మార్నేని ఫనీంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆద్యక్షుడు రాంచందర్ రావు, ఉప్పల్ మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , ఉప్పల్ మాజీ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి , బీజేపీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్ప రెడ్డి లు హాజరై శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి ఉప్పల్ పట్టణ ప్రజలకు బోనాలు శుభాకాంక్షలు తెలియజేశారు .అతిధులకు ఆలయ కమిటీ చైర్మన్ తేలకల మోహన్ రెడ్డి శాలువాతో సన్మానించి అమ్మవారి పటాన్ని బహుకరించారు .అనంతరం మీడియా తో మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు ప్రజలపై ఉంటుందని లోకసంస్థ సుఖినో భవంతు , అమ్మవారి అశీసులతో ఈసారి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వచ్చేవిదంగా చేస్తామని రాష్ట్ర అధ్యక్షునిగా నా బాధ్యతని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మహంకాళి లక్ష్మణ్ , బల్వంత్ చారి , రావుల బాలకృష్ణ , గొంగ్లూరి శ్రీనివాస్ శర్మ , జాజుల నగేష్ గౌడ్,
డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ , కోశాధి కారి దువల రమేష్ , ఉపాధ్యాక్షురాలు నామ అనిత , జూలూరి శ్రీధర్ గుప్తా ,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , పకీర్ నర్సిరెడ్డి , అంజి రెడ్డి గారు , ఆడెపు రమేష్ గారు, చోలేటి బ్రహ్మాచారీ ,శ్రీనివాస్ , మేనక , ఆదిలక్ష్మి , మంగమ్మ , భాగ్యరాజ్, రాహుల్, వెంకట్ , జైరామ్ , వినయ్ , కార్తీక్ , శుభాన్ , రామయ్య , తదితరులు పాల్గొన్నారు.

# కెప్టెన్ వీరరాజా రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు



**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్ ):** దేశ సేవలో కెప్టెన్ వీర రాజారెడ్డి చేసిన అత్యున్నత త్యాగాన్ని స్మరించుకుంటూ హబ్సిగూడ లోని ఆయన విగ్రహానికి రాజారెడ్డి కుటుంబ సభ్యులు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రాంచందర్ రావు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి,హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ,రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి,వెంకట్ రావు ఉప్పల్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కెప్టెన్ వీరరాజా రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. యువకులు దేశ సేవ చేసేందుకు ముందుకు రావాలని నాయకులు సూచించారు.

# మంచినీటి పైప్ లైన్ లు వేశారు.. గుంతలు పూడ్చడం మరిచారు.. ఇబ్బంది పడుతున్న జనం






## – మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు

**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్ ):** జలమండలి అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారింది. కాంట్రాక్టర్లపై అధికారుల ఆజమాయిసి కొరవడంతో ఇష్టానుసారంగా పనులు చేసి వదిలిపెట్టేశారు. దీంతో మల్లాపూర్ డివిజన్ భవాని నగర్ కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జలమండలి అధికారులు మూడు మాసాల క్రితం భవాని నగర్ లో మంచినీటి నూతన పైప్ లైన్ లు వేశారు. పైప్ లైన్లు వేయడానికి తవ్విన రోడ్లలో వాటిని నామమాత్రంగా పూడ్చడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మట్టితో పూడ్చి వదిలివేయడం వల్ల అవి కుంగిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. భవాని నగర్ లో పైప్ లైన్ ల కోసం వేసిన గుంతలను పూడ్చాలని మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. తవ్విన గుంతల్లో దిగిపోతూ పెద్దపెద్ద వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా భవాని నగర్ ప్రధాన ప్రధాన రహదారిపై పైప్ లైన్ వేసి మట్టితో పూడ్చడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మూడు మాసాలుగా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన లేనిపోని సమాధానాలు చెప్తున్నారు కానీ సమస్యను పరిష్కరించడం లేదని మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పైప్ లైన్ పనులు చేసింది ఓ ఆర్ ఆర్ చెందిన కాంట్రాక్టర్ పని అని తామేమి చేయమని జలమండలి అధికారులు పేర్కొనడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్ ):** బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ మహంకాళి అమ్మవారి దేవాలయం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు

## – రామచంద్రరావును సత్కరించిన బిజెపి నేత మేకల దయాసాగర్ రెడ్డి

**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ పట్టణంలో జరుగుచున్న మహంకాళి అమ్మవారు, ఈదమ్మా అమ్మవారి బోనాల పండుగ సందర్బంగా ఉప్పల్ పట్టణంలో నెలకొని ఉన్న మహంకాళి అమ్మవారి దర్శనార్థం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మొదటిసారిగా ఉప్పల్ పట్టణానికి వచ్చి మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఉప్పల్ పట్టణంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వెలుగొందాలని, ఉప్పల్ పట్టణంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పదాతి శ్రేణులకు సూచనలు చేస్తూ రాబోయే ఎన్నికలకు, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తేవడానికి పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ పార్టీలో అందరూ కలిసికట్టు ఉ ంటూ భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకు సమయుత్తం కావాలని పిలుపునిచ్చారు. ఉప్పల్ కు మొదటిసారిగా వచ్చిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావును బిజెపి నాయకులు మేకల దయాసాగర్ రెడ్డి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉ పాధ్యక్షులు, ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పా రెడ్డి ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మేకల దయాసాగర్ రెడ్డి, ఇతర స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించారు.



# అత్యంత వైభవంగ పోచమ్మ, ఈదమ్మలకు బోనాలు సమర్పించిన ఎదులబాద్ మహిళలు

**ఘట్కేసర్ జూలై 31 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధి లోని ఎదులాబాద్ గ్రామం లోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.
తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా మహిళలు వేపాకులు, పువ్వులతో బోనాలను పూధించి ఈదమ్మ, పోచమ్మ ఆలయాలకు ఊరేగింపుగా డప్పు చప్పుల్లతో తీసుకెళ్లి అమ్మవార్లు ఈదమ్మ, పోచమ్మ తల్లులకు బోనం నైవేద్యం సమర్పించారు. భారీగా తరలివచ్చిన గంగపుత్రులు, అమ్మవారిని దర్శించుకొని వారు యొక్క మొక్కులు తీర్చుకున్నారు.



గంగపుత్రుల కుల వృత్తికి చెందిన చేపలు పట్టె వలలను రంగు రంగుల పూలతో అలంకరించి దారి పొడవునా ప్రదర్శిస్తూ గంగపుత్ర యువకులు డబ్బు చప్పుల మధ్య ఆటపాటలతో ఇదమ్మ ఆలయానికి వరకు తీసిన ఊరేగింపును గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.
ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు మెట్టు నరసింహ్మా సతీమని ఇందిరమ్మ కమిటి సభ్యురాలు మెట్టు పుష్పలత గంగపుత్ర బందు మిత్రులకు బోనాల పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వరద నీటి కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ.1 కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వరద నీటి కాలువ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు.ప్రతి కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం అని, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సునీత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో నివసించే రామచందర్ రావు(74) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డి.వి.జి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సమ్మారెడ్డి, లావణ్య, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# నెహ్రూ నగర్ కమిటీ హాల్ ను సందర్శించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు , అధికారులు





**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్ ):**రామంతపూర్ డివిజన్ నెహ్రూ నగర్‌లోని కమిటీ హాల్ అభివృద్ధి పనుల నిమిత్తం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు , ఏ.ఈ. మౌనిక , నెహ్రూ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముత్తినేది జగదీష్ తో కలిసి కమిటీ హాల్‌ను సందర్శించారు. అవసరమైన అభివృద్ధి పనులపై ఏఈ కి సూచనలు అందజేశారు.గత నెలలో కమిటీ హాల్ అభివృద్ధి కోసం రూ.15 లక్షల ప్రతిపాదనలు పంపించామని, మరో వారం రోజుల్లో అనుమతులు రాబోతున్నాయని కార్పొరేటర్ తెలిపారు. ముఖ్యంగా రెండో అంతస్తు వర్షాకాలంలో లీకేజీ సమస్యను, పెయింటింగ్, ఫ్లోర్ టైల్స్,క్రొత్త బోర్, ఖాళీ స్థలం లో రేకుల షెడ్ పనులకు అనుమతుల అవసరం ఉన్నదని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్, పర్రి శ్రీనివాస్, ప్రభాకర్ చారి, కె. సత్తయ్య, కోశాధికారి సురేష్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 4 ఎ. ఎం. హైదరాబాద్ బిర్యాని హెూటల్ ని ప్రారంభించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర హైదరాబాద్ 4:00 ఏ. ఎం బిర్యాని సెంటర్ ని ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ప్రారంభించారు. గురువారం జరిగిన హైదరాబాద్ ఫోర్ ఎ ఎం బిర్యాని సెంటర్ ప్రారంభోత్సవానికి అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉపాధి రంగాలలో ఇలాగే రాణించాలని ముందుకు కొనసాగాలని అరుణ్ పటేల్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్,పవన్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ మెంబెర్ ఆకుల సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా, సచిన్ యువకులు పాల్గొన్నారు.

# నానో యూరియా ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి-ఏడిఏ రమేష్ బాబు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 31)**నానో యూరియా ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చునని ఏడిఏ రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో పత్తి రైతులకు నానో యూరియా, నానో డీఏపీ వినియోగం, ప్రయోజనాలపై వ్యవసాయశాఖ అధికారులు ఇఫ్కో సంస్థ సంయుక్తంగా గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఏడీఏ రమేష్‌బాబు మాట్లాడుతూ నానో యూరియా ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. నానో యూరియా 500 మిల్లీ లీటర్ బాటిల్ సుమారు 45 కేజీల యూరియా బస్తాకి సమానం అన్నారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకం వల్ల పంట దిగుబడి 10 నుంచి 15శాతం పెరుగుతుందని, పర్యావరణ హితమైన ఎరువు మట్టి నాణ్యతను కాపాడుతుందని, నీటి కాలుష్యాన్ని తగ్గితస్తుందన్నారు. అనంతరం రైతులకు నానో యూరియా ప్రయోజనాలపై, వాడక విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవయసాయ శాఖ అధికారి కష్ణకాంత్, ఐఎఫ్ఎఫ్‌సీవో మార్కెటింగ్ అధికారి శరత్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

**-బోనాల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచన**

**- సీసీ కెమెరాలను పరిశీలించిన సీపీ**





**ఉప్పల్, జూలై 31 ( నమస్తే హైదరాబాద్ ):** రాచకొండ సిపి సుధీర్ బాబు ఉప్పల్ పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు. అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు సూచనలు చేశారు. ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలో బోనాలు జరుగుతున్న సందర్భంగా ఏరియాలలో భారీ బందోబస్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలని అధికారులను సూచించారు.

# సాంగ్ ను విడుదల చేసిన కమిషనర్ అనూష



**నమస్తే హైదరాబాద్ :** పొగాకు బోర్డు ఉద్యోగి చదలవాడ శ్యామ్ కందుకూరు మీద రచించిన పాటను మున్సిపల్ కార్యాలయం లోమున్సిపల్ కమిషనర్ కే. అనూష చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతివారికి తాము జన్మించిన ఊరిపై మమకారం ఉంటుందని ఆ మమకారంతో కందుకూరు లో ఉన్న ప్రత్యేకతను చాటుతూ, కందుకూరు గొప్పతనాన్ని వివరిస్తూ కందుకూరు మీద మీద పాటను శ్యాం చాలా చక్కగా రచించాడని శ్యామును ఆమె అభినందించారు. తాను జన్మించిన కందుకూరు గొప్పతనాన్ని గురించి పాట రాసే అదృష్టం తనకి కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ పాటకు సహకరించిన అందరికీ, పాటను విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్ కు శ్యామ్ ధన్యవాదాలను తెలిపారు. ఈ పాటను జగన్మోహన్ ఎడిట్ చేయగా, రాజు ఫోటోగ్రఫీ అందించారు. ఈ పాటలో పట్టణ ప్రముఖులు డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, మహమ్మద్ యూసఫ్, నాని వైష్ణవ్, అజయ్ నటించారు. ఈ పాట గ్రేట్ కందుకూరు క్రియేషన్ బ్యానర్ పై యూట్యూబ్ లో అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటిలింగం జీవీ రాజేంద్రప్రసాద్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మండల వైద్యాధికారి ఎనగందుల నాగరాజు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 31)**వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని వర్థమానుకోట, ఈటూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు కీటక జనిత, సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వర్ష కాలంలో ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందుతాయని అవి కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా,బోధ కాలు వ్యాధి, మెదడు వాపు వ్యాధి వంటి వ్యాదులు సోకుతాయన్నారు. ఈ వ్యాదులు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చేందుతాయన్నారు. వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన కలుషితమైన ఆహారపదార్థాలు, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా సంభవించే ఆస్కారం ఉందన్నారు. ప్రతి ఒక్కరు వర్షకాలంలో పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని సూచించారు. అనంతరం దోమల వల్ల కలుషితమైన ఆహారం, నీళ్ల ద్వారా వచ్చే వ్యాదులు, పాముకాటుకు గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, పల్లే డాక్టర్ నాజీయా, మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, హెచ్‌ఎంలు బుర్హానోద్దీన్, కష్ణవేణి, సూపర్ వైజర్ రామచంద్ర, వైద్య సిబ్బంది ఎల్లమ్మ, బేబి, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీలలో గెలుపు ఓటముల కంటే క్రీడాస్ఫూర్తి ఎంతో ముఖ్యం ఏకేయూ రిజిస్ట్రార్

## - ఎన్.వి.ఎస్ లో ముగిసిన రీజినల్ స్థాయి బాక్సింగ్ పోటీలు

**నమస్తే హైదరాబాద్ :** ఆటల పోటీలలో గెలుపు, ఓటములన్నింటిని కంటే క్రీడా స్ఫూర్తి ఎంతో ముఖ్యమని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు అన్నారు. పి.యం. శ్రీ నవోదయ విద్యాలయంలో రీజినల్ స్థాయి బాక్సింగ్ పోటీలు 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 3రోజుల పాటు నిర్వహించారు.పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, ప్రత్యేక అతిథులుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ విబు ప్రసాద్ సాహూ, ఆంధ్రకేసరి విద్యా కేంద్రం ప్రిన్సిపాల్ కె. రామిరెడ్డి, అలాగే పి.ఉదయరాజు, ప్రకాశం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి పాల్గొని ఫైనల్ పోటీలను తిలకించి విద్యార్థులను ఉత్సాహ పరిచారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు, పతకాలను అందజేశారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, కర్ణాటక, కేరళ, అండమాన్ %డ% నికోబార్, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి నవోదయ విద్యాలయాల్లో చదువుతున్న మొత్తం 93 మంది బాలబాలికలు పాల్గొనగా,వారిలో 54 మంది జాతీయ స్థాయిలో పాల్గొనడానికి అర్హత సాధించారు. జాతీయ స్థాయి పోటీలు హర్యానా రాష్ట్రం, కర్నాల్ జిల్లా నందు నవోదయ పాఠశాలలో ఈ ఆగష్టు 20,21,22తేదీలలో జరుగుతాయని నవోదయ విద్యాలయ ప్రధానాచార్యులు సి.శివరామ్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ప్రొఫెసర్ హరిబాబు క్రీడల వల్ల ఒత్తిడిని అధిగమించ వచ్చుని, స్పోర్ట్స్ కోటాలో పైచదువులకు, ? ఈ పోటీలను నిర్వహించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నవోదయ స్కూల్ ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ముద్దుబిడ్డ కామ్రేడ్ పూనెం లింగన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 31)**ఆదివాసి ముద్దుబిడ్డ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ప్రతిఘటన ఉద్యమ నేత కామ్రేడ్ పూనెం లింగన్న ఆశయ సాధనకు కషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, మాజీ సర్పంచ్ యానాల సుధాకర్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి స్టేజీ వద్ద కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్సిజం, లేనినిజం, మావో ఆలోచన విధానాలతో కామ్రేడ్ లింగన్న ఆదివాసీల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని కొనియడారు. భూమిలేని పేదలకు భూమి పంచి ఎన్నో గ్రామాలని నిర్మించి, పోడు భూముల పట్టాల కోసం పోరాటం నిర్వహించి విజయం సాధించడంలో కామ్రేడ్ లింగన్న పాత్ర మరువలేనిదన్నారు. కామ్రేడ్ లింగన్న కటిక చీకటిలో బ్రతుకుతున్న ఆదివాసి గ్రామాలకు విద్యుత్, విద్య, రోడ్డు రవాణా సౌకర్యాల కోసం పోరాటాలు నిర్వహించారని అన్నారు. 2019 జూలై 31న గుండాల మండలం రోళ్లగడ్డ వద్ద టీఆర్ఎస్ ప్రభుత్వం బూటకపు ఎన్‌కౌంటర్ చేసిందన్నారు. కామ్రేడ్ లింగన్న వర్గపోరాటం అనే అగ్నిగుండంలో తనకు తాను నిగ్గు తేల్చుకుంటూ ఒక నిజమైన కమ్యూనిస్టు విప్లవకారుడిగా ఎదిగారన్నారు. కామ్రేడ్ లింగన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు ఎషబోయిన లింగయ్య, గాడుదల శ్రీను, ఏనుగుల లింగస్వామి, అక్కిరెడ్డి సైదులు, కడారి సైదులు, దేవరకొండ కష్ణ, ఏర్పుల శ్రీను, మధు, సత్యనారాయణ, నర్సయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బైక్ దొంగలను పట్టుకున్న ఘట్కేసర్ పోలీసులు

**ఘట్కేసర్,జులై 31(నమస్తే హైదరాబాద్ )**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి లో బైక్ దొంగతనాలు చేస్తున్న ఇద్దరిని ఘట్కేసర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారు మాట్లాడుతూ అంబర్పేట్ బతుకమ్మ కుంటకు చెందిన మహేష్ (20) శ్రీధర్ (20) ఇద్దరూ పాత నేరస్తులు. ఈ నెల 17న ఘనపూర్ లో ఓ హాస్టల్ వద్ద బైకు దొంగతనం చేశారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు బైక్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఘట్కేసర్ సీఐ బాలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడమే కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం మాజీ జడ్పీటీసీ ఆర్, సంతోష్ కుమార్.

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని వేమనపల్లి, నీల్వాయి రైతు వేదికలల మండలానికి నూతనంగా మంజూరైనా 713 రేషన్ కార్డులను తాహసీల్దార్ సంధ్యరాణి మరియు మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ , మాజీ జడ్పీటీసీ ఆర్, సంతోష్ కుమార్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా

మాజీ జడ్పీటీసీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా అర్హులైన వారికి రేషన్ కార్డులు రాక చాల రకాలుగు ఇబ్బంది పడాల్సి వచ్చిందని తెలంగాణలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్నా రాని అందులో భాగంగానే మొదటి ప్రాధాన్యతగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలోలి

నాయబ్ తహసీల్దార్ నక్క సాయి కృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఖాళీక్,మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీలు ఆకుల లింగా గౌడ్,కుర్రు వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ ఒడిలా రాజన్న,మాజీ సర్పంచ్ తోకల రాంచందర్, మధుకర్ గౌడ్, భగవంతు, నాయకులు మధుసూదన్, దండేరా మహేష్, దొబ్బల సంతు, శ్రీ శైలం, అన్నారపు శంకర్, కొండి శ్రీకాంత్, పురుషోత్తం, కుమ్మరి శ్రీను,చెన్నూరి



చెందు, మోర్ల రమేష్,కొట్రంగి శ్రీనివాస్,నీక్కూరి జనార్దన్,పాయిల లచ్చన్న, నాయిని శంకర్, ఇగురం జగన్, కొంపూరి రమేష్, నీక్కూరి రామన్న, ప్రభాకర్ గౌడ్, ఆవులమారి పున్నం, డోబ్బల పోశం, కామెర గణేష్, వినోద్ రెడ్డి, షౌకత్ అలీ, అన్వర్ అలీ, అబ్దుల్ ఖాన్, రఫీయొద్దీన్, కాయిత తిరుపతి, వేమూనూరి సంతోష్ రెడ్డి, నామ్ దేవ్, పాల్గొన్నారు

# పెండ్యాల విశ్వ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు....





**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ లక్ష్మిపురం ప్రాంతానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పెండ్యాల విశ్వ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ నిన్న మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పనిచేస్తూ రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం చాలా బాధాకరం అని వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు....

ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# పాలకుర్తి సోమేశ్వర స్వామి వారి సేవలో ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి







**నమస్తే హైదరాబాద్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సోమేశ్వర స్వామి ఆలయంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా వారు ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి అభిషేకం, అర్చనలు, హారతులు నిర్వహించగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఆలయంలో ఘంటానాదం మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమం భక్తిమయంగా సాగింది.పూజ అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖంగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని, వారి ఇళ్లలో శాంతి, ఐశ్వర్యం నిండాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించాను. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలనే నా ఆకాంక్ష అని చెప్పారుటీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఈ నియోజకవర్గ ప్రజలు అన్ని విధాలా ఎదగాలని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా జీవించాలనే మా ఆకాంక్ష. భగవంతుడి ఆశీస్సులతో ప్రజల అవసరాలను తీర్చే

# శ్రావణమాసం మొదటి గురువారం సందర్భంగా సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు



**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోని సాయిబాబా గుడిలో గురువారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.సాయిబాబా గుడిని అందంగా ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలో సాయిబాబా గుడి ని అత్యంత సుందరంగా కనిపించేలా అలంకరణ చేశారు.గురువారం ఉదయం సాయిబాబా వారికి అభిషేక , అర్చన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని సాయిబాబా వారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

# నియోజకవర్గ స్థాయి పార్టీ విస్తృత సమావేశం.



**నమస్తే హైదరాబాద్ :** బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ విస్తృత, స్థాయి సమావేశానికి అధిక సంఖ్యలో హాజరైన నియోజకవర్గ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని తెలిపారు.కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన అనేక పథకాలను రేవంత్ ప్రభుత్వం నీరుగార్చి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైన వ్యతిరేఖత మొదలయ్యిందని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులకే మద్దతు ఇస్తారని, కావున పార్టీ సైనికులందరూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది మన పార్టీ ప్రభుత్వమేనని, ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉన్నా పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతీ ఒక్కరికీ రానున్న కాలంలో పార్టీ పరంగా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పై విస్తృతంగా అవగాహన కల్పించాలి-

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చీఫ్ కమిషనర్ డా. జీ. చంద్ర శేఖర్ రెడ్డి నీ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాద్లోని ఆయన ఛాంబర్లో కలిసి పుష్పగుచ్ఛం అంధ చేశారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి సంస్థ, ఎలక్షన్ వాచ్ కమిటీ ద్వారా చేస్తున్న సేవలను. ఈ కార్యక్రమంలో మేకల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# మా వార్తలు రాస్తే చెట్టుకు కట్టేసి కొడతాం ప్రభుత్వం కార్యాలయంలో అధికారుల సాక్షిగా విలేకరుల అంతు చూస్తాంహౌ అంటూ వీరంగం

## విలేకరులపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల జులుం

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పోలీస్ స్టేషనులోహౌఫిర్యాదు

**నమస్తే హైదరాబాద్ :** శ్రీసత్యసాయిజిల్లా కదిరి నియోజకవర్గం నంబులపూలకుంట మండలహౌకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంహౌవద్దకు వార్త సేకరణకు వెళ్లిన విలేకరుల పట్ల ఇరువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులుహౌఅసభ్యకర పదజాలంతో దూషించారు. వివరాలలోకి వెళితే గురువారం మండల కేంద్రంలోని నల్లగంగమ్మ గుడి వద్ద అక్రమంగా ఫ్లాట్లు వేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈటేహౌనాగరాజు, నూర్ కాంతహౌరానాలను మండల పరిషత్ కార్యాలయానికి రావాలని ఎంపీడీవో, తహసీల్దార్, డిప్యూటీ ఎంపీడీవోలు పిలిపించారు. కాగా అప్పటికే అక్కడ ఉన్న విలేకరులను చూసి దూషణలకు దిగారు. మా వార్తలు రాస్తే చెట్టుకు కట్టేసి కొట్టి మీ అంతు చూస్తాంహౌఅంటూ వీరంగం సృష్టించారు. అనంతరం మండల



ఏపీయూడబ్ల్యూజే కమిటీ ఆధ్వర్యంలోహౌవిలేకరులపై దుర్భాషలాడినహౌఇరువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులపైహౌకేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎస్సై వలీబాషా కు ఫిర్యాదు చేశారు.

# ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి.. ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఆపదలో అండగా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం 36 మంది లబ్ధిదారులకు 21 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదవారి కోసం ఆరోగ్య శ్రీ పరిధిలో రాని వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి ద్వారా సహాయం చేస్తున్నారని, ముందుగా తమ నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో సుమారుగా మూడున్నర కోట్ల రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని తెలియజేయడానికి ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య ,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సీ అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు..

### ఆపధకాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు కు కృతజ్ఞతలు తెలిపిన మంద రిషిత్ కుటుంబ సభ్యులు..

### రూ. 7,00,000/-ల ఎల్ ఓ సీ నేడు వారి కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు..








**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట నియోజకవర్గం వర్ధన్నపేట మండల పరిధి లోని చెన్నారం గ్రామానికి చెందిన మంద నాగరాజు కుమారుడు మంద రిషిత్ 3సం. చెవ్వు సమస్యతో బాధపడుతున్న క్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో కోటి ప్రభుత్వ ఇ ఎన్ టీ ఆస్పత్రిక లో చికిత్స కోసం బాధిత కుటుంబానికి రూ. 7,00,000/-ల (7లక్షల రూపాయల ఎల్ ఓ సీ) కాపీని నేడు హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు....

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్యం విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు...

నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దని ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు...

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మంద నాగరాజు, కొమురమ్మ,లు ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.....

ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న, ఓబీసీ జనరల్ సెక్రటరీ ఉప్పరపల్లి యాదగిరి, మండల యూత్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు, బర్ల సతీష్, మాజీ గ్రామ సర్పంచ్ సింధం లక్ష్మి నారాయణ, కల్లెపు రాజు, తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# తెలుగు అధ్యాపకురాలు షహనాజ్ బేగం ఆకస్మిక మరణం



**నమస్తే హైదరాబాద్ :** ,టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో తెలుగు అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఎన్.కె. షహనాజ్ బేగం ఆకస్మికంగా గుండెపోటుతో గురువారం ఉదయం హైదరాబాదులో మరణించారు. ఆమె టిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలోనే విద్యను అభ్యసించి ఇదే కళాశాలలో 2021 నుంచి అధ్యాపకురాలుగా పనిచేయుచున్నారు. సొంత ఊరు కందుకూరు కావడం, చదువుకున్న కళాశాలలోనే పనిచేయటం ఎంతో ఉత్సాహంగా ఉంటుందని అనేకసార్లు తెలిపారు. కళాశాల అభివృద్ధి కోసం, విద్యార్థినీ విద్యార్థుల యొక్క ఉన్నతి కోసం ఆమె ఎంతగానో పాటుపడాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ తెలియజేశారు.

ముఖ్యంగా మహిళా సాధికారత విభాగానికి కన్వీనర్ గా విద్యార్థులకు అనేక సృజనాత్మకమైన మోడల్స్ తయారు చేయడంలో, మగ్గం వర్క్, కుట్టు మిషను , చేతి అల్లికలు తదితర అంశాల్లో విశేషమైన నైపుణ్య శిక్షణ అందించారు. అంతేకాకుండా తెలుగు అధ్యాపకురాలుగా దాదాపు 50 పైగా పరిశోధనాత్మక వ్యాసాలు కూడా ఆమె ప్రచురించడం జరిగింది. ఇట్లాంటి నైపుణ్యం కలిగిన అధ్యాపకురాలు తమ మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఎంతో విషాదంతో తెలియజేశారు. వారి మరణానికి సంతాపం ప్రకటిస్తూ, కళాశాలలో సంతాప సభ ఏర్పాటు చేసి మౌనం పాటించి వారి సేవలను కొనియాడారు.

# మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం....

### మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక..

### మహిళలు సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు..

### నూతన సఖి కేంద్రం (వన్ స్టాప్ సెంటర్) ను ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, మేయర్ సుధారాణి...








**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ లోని లష్కర్ బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సఖి కేంద్రం వన్ స్టాప్ సెంటర్ ని స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:- ....

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం సఖి కేంద్రాల ఏర్పాటును చేపట్టింది. ఇక్కడ మహిళలకు మానసిక, శారీరక, న్యాయ సహాయం ఒకే చోట అందించబడుతుంది. మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక అవుతుంది అని అన్నారు.మహిళలు సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల కు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో రాజీ పడదని పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా కేంద్రంలో అన్ని విధాలుగా అనుకూల వాతావరణంలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అని అన్నారు... ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

# సిపిఐ సభ్యత్వం నుండి ఎస్కే హుస్సేన్ ను పార్టీ సస్పెండ్

**నమస్తే హైదరాబాద్ :** స్థానిక కోటారెడ్డి భవన్ సిపిఐ ఆఫీసులో పార్టీ అత్యవసర సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు మాట్లాడుతూ జులై 25 వ తేదీ జరిగిన పార్టీ నియోజకవర్గ మహాసభలో షేక్ హుస్సేన్ అనే వ్యక్తిని పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు గురించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ, సమాచార హక్కు చట్టంతో ఆర్థిక దోపిడీలకు పాల్పడుతూ, పార్టీ నిబంధన వలికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎస్కే హుస్సేన్ ను పార్టీ కార్యవర్గ నుండి తొలగించడం జరిగింది. అప్పటి నుండి స్థానిక పార్టీ నాయకత్వం పైన కూడా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ అసభ్యకర పోస్టులు చేస్తుండడంతో అతనిని పార్టీ సభ్యత్వం నుండి తొలగించినట్లు ఆయన తెలియజేశారు. ఎస్కే హుస్సేన్ తండ్రిగారైన కామ్రేడ్ హుస్సేన్ పార్టీ నిబద్ధత గల వ్యక్తి. ఆయన ఉద్యోగరీత్యా భిలాయిలో ఉంటూ పార్టీ ట్రేడ్ యూనియన్ లో పనిచేసి ఉద్యోగం విరమణ పొందిన అనంతరం పార్టీ పట్ల నిబద్ధత విధేయత పనిచేసిన వ్యక్తి కామ్రేడ్ హుస్సేన్. అటువంటి నిబద్ధత కలిగిన వ్యక్తికి జన్మించిన ఎస్కే హుస్సేన్ అనే వ్యక్తి ఆర్థిక అరచకాలు పాల్పడుతూ ఉద్యోగులే తన టార్గెట్గా సమాచార హక్కు తో లక్షల రూపాయలు దోచుకున్నాడని పలుమార్లు పార్టీ దృష్టికి రావడంతో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పలుమార్లు అతనిని పార్టీ హెచ్చరించిన అతని వైఖరి మారకపోవడంతో పార్టీ నుండి తొలగిస్తున్నట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డి ఆదినారాయణ, కే మురళి, నత్త రామారావు, ఎం లక్ష్మీనారాయణ, యు మాధవరావు, బి బాల బ్రహ్మచారి, కే రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి మండల యువజన అధ్యక్షుడిగా చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి నియామకం

హన్మకొండ లోని లష్కర్ బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కారంపూడి మండల వైసీపీ యువజన అధ్యక్షుడుగా చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో క్రియశిలక కార్యకర్తగా పనిచేస్తూ కారంపూడి మండలంలోని అన్ని వర్గాల యువత, నాయకులు నుండి మంచి పేరు సంపాదించారు. పార్టీకి అభిమానిగా ఉన్న అతని సేవలను గుర్తించిన అధిష్టానం నియమించింది. మాచర్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మండల యువజన అధ్యక్షుడిగా నాలుగవసారి చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డిని నియమించారు.

# హన్మకొండ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు....





**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మరియు సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాల ఏర్పాటు పై హన్మకొండ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ చాయి లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

జాతీయ స్థాయి ప్రమాణాలతో రాష్ట్రంలోనే అత్యుత్తమ క్రీడా పాఠశాలను వరంగల్ లో ఏర్పాటు చేయాలనీ స్పోర్ట్స్ అథారిటీ అధికారులకు సూచించారు. ముందుగా వరంగల్ లో స్పోర్ట్స్ మరియు సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాల ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 15నుండి క్రీడా పాఠశాల ప్రారంభించడానికి అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తాత్కాలిక క్రీడా పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 80మంది విద్యార్థులతో క్రీడా పాఠశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందుకు అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు హాస్టల్ వసతి, ఇండోర్, అవుట్ డోర్ క్రీడలకు కావాల్సిన ఏర్పాట్లు, తరగతి గదులను ఏర్పాటు చేయాలనీ సూచించారు. తాత్కాలికంగానే ఏర్పాటు చేస్తున్న సుమారు 2సంవత్సరాల పాటు విద్యార్థులు ఉండనున్న నేపథ్యంలో పనుల్లో నాణ్యత పాటించాలని అన్నారు. పాఠశాల ఏర్పాటుకు సంబందించిన జీవోను విడుదలకు తాము కృషి చేస్తామని, అధికారులు త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలనీ సూచించారు. అలాగే జీవో విడుదల అయిన వెంటనే జిల్లా కలెక్టర్ భూ బాధలయింపుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ స్థాయి ప్రమాణాలతో, అన్ని హంగులతో కూడిన అత్యుత్తమ పాఠశాల నిర్మాణానికి సంబందించిన డిపిఆర్ సిద్ధం చేయాలనీ సూచించారు. రేపు ఉదయం 9గంటలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియాన్ని అందరం కలిసి పరిశీలిద్దామని, అవసరమైన మరమ్మత్తులు, మౌలిక వసతుల కల్పనపై అక్కడే చర్చిద్దామని అధికారులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, జిల్లా యువజన క్రీడా అధికారులు, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

## నూతన వస్త్ర ఫలపుష్ప అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు....





**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్ టి ఆర్ నగర్ గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పూర్ణచందర్ కోడలు భవిష్య నూతన వస్త్ర ఫలపుష్ప లంకరణ కార్యక్రమం శుభం గార్డెన్స్ లో జరగగా పాల్గొని చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# లకావత్ యాదగిరి పదవవీ విరమణ సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు....






**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ కాకతీయ విశ్వ విద్యాలయం లోని సెనేట్ హాల్ నందు కాకతీయ విశ్వ విద్యాలయం మాజీ టీఎన్జీవోస్ అధ్యక్షుడు యూనివర్సిటీ డ్రైవర్గా ఉద్యోగం నిర్వహించి నేడు పదవి విరమణ పొందిన లకావత్ యాదగిరి పదవి విరమణ సన్మానం సభలో స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

అనంతరం ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు లు పదవి విరమణ పొందిన లకవత్ యాదగిరిని శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు....

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు...



**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధి లోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన ఐనవోలు దేవస్థాన డైరెక్టర్ పెండ్లి మంజుల - సంపత్ రెడ్డి దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో హన్మకొండ ప్రకాష్ రెడ్డి పేట లో పాల్గొని కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...ఎమ్మెల్యే నాగరాజు వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

# పారిశుద్ధ్య కార్మికురాలు పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి..

<u>శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఏ కమల డిమాండ్..</u>

<u>సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్..</u>



**నమస్తే హైదరాబాద్ :** సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు నల్ల రిబ్బన్లు ధరించి బిజిలీ భవానికి న్యాయం చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ కరోనా టైం లో కూడా తమ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందించిన పంచాయతీ కార్మికులపై దౌర్జన్యం చేయటం హేయమైన చర్య అని అన్నారు.పంచాయతీ కార్మికురాలు భవానీ పై దాడి చేసిన ఉమామహేశ్వరరావును వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మహిళా కార్మికులపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయకుండా పోలీసులు నిర్లిప్తంగా ఉండటం మంచి పద్ధతి కాదని,ఉద్యమం చేసేవారిని అంచి వేయటానికి అరెస్టులు చేసి వ్యతిరేతర పోలీస్ స్టేషన్లకు తరలించిన వారు దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయటానికి ఏ రాజకీయ పార్టీ నాయకులు అడ్డుపడుతున్నారు పోలీసులు బహిర్గతం చేయాలని అన్నారు.టిడిపి ప్రజాప్రతినిధుల అండతోనే ఉమామహేశ్వర రావు అనే వ్యక్తి దాడి చేశాడని ఆమె ఆరోపించారు దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వీరమ్మ, చందర్రావు,ప్రశాంత్,శివ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వజ్రాల ధనలక్ష్మి,వి వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు

**నమస్తే హైదరాబాద్ :** కందుకూరు నుండి పొన్నలూరు వెళ్లే ప్రధాన రహదారిలో దూబగుంట సమీపంలో పొగాకు బోర్డు దగ్గర పెద్ద గుంత ఏర్పడి రాకపోకలను చేయాలంటే ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురివుతున్నారు. ఈ వైపున ప్రతినిత్యం వందలాదిమంది వివిధ పనులు నిమిత్తం రాకపోకలను చేస్తుంటారు. ప్రయాణికులతో రద్దీగా ఉండే రహదారికి జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ చెరుకూరు గ్రామం నుండి కందుకూరుకు వెళ్తున్నప్పుడు ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతను గుర్తించారు.వెంటనే స్పందించి మోదడుగు వెంకట నరసింహారావు సహకారంతో 20 బస్తాల మట్టిని తీసుకుని వచ్చి ఆ పెద్ద గుంతని పూడ్చి ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక మరమ్మతులను చేపట్టారు.భవిష్యత్తులో కచ్చితంగా గుంత వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అధికారులు వెంటనే స్పందించి గుంతకి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులపై నిర్బంధం ప్రయోగించినా, కేసులు పెట్టినా ఉద్యమం ముందుకే జెఏసి నాయకుల ఉద్ఘాటన

**నమస్తే హైదరాబాద్ :** ఉలవపాడు మండలం. కరేడులో భూ సేకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భాగస్వాములైన రామకృష్ణాపురానికి చెందిన ముగ్గురు గిరిజన మహిళలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి, ఈనెల 26న రిమాండ్ కు పంపించినది. ఆ మహిళలు. గురువారం. బెయిల్ పై విడుదలై.కరేడు. రామకృష్ణ పురంనకు. వస్తున్న సందర్భంగా ఉద్యమకారులకు.రామకృష్ణాపురం. బ్రిడ్జి వద్ద కరేడు. గ్రామస్తులు, జేఏసీ, వామపక్ష పార్టీల నేతలు వందలాది మందితో ఎదురేగి స్వాగతం పలికి పూల మాలలు వేసి, పూలు చల్లుతూ, బాణాసంచా పేల్చారు. కరేడులో ఉద్యమకారులపై ప్రభుత్వ నిర్బంధ కాండను ఆపాలని, బలవంతపు సేకరణ ఆపాలని, గో బ్యాక్ ఇండో సోల్, సేవ్ కరేడు అంటూ పెద్ద ఎత్తున నినదించారు. రామాలయంలో పూజలు నిర్వహించారు, అనంతరం రామకృష్ణాపురంలో ఉద్యమకారుల తో అభినందన సభ జరిగింది. ఈ సభకు సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సభలో కరేడు భూ సేకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు బత్తుల వెంకట రమణారెడ్డి, మిరియం శ్రీనువాసులు, వామపక్ష పార్టీల నేతలు కే నాంచార్లు, బూసి సురేష్ బాబు పాల్గొని మాట్లాడారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ కరేడులో ప్రభుత్వ చేస్తున్న భూ సేకరణ చాలా అన్యాయమైనది అన్నారు. ప్రజలందరూ సెంటు భూమి, ఉన్న ఇల్లు ఇచ్చేది లేదని ముక్తకంఠతో చెప్తున్నా, ఇది పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమంపై అసత్య ప్రచారం చేసినా, ప్రజా ప్రతినిధులు కొంతమందిని ప్రలోభ పెట్టి భూములు ఇస్తామని చెప్తున్నా, ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టినా, ప్రభుత్వం 30 యాక్ట్ పెట్టి నిర్బంధం ప్రయోగించినా ఉద్యమాన్ని ఆపలేరని, ఇంకా ముందుకే పోతుందని హితవు పలికారు. ప్రభుత్వం దుందుడుకు చర్యలు మానుకోవాలని కోరారు. జైలుకెళ్లిన ముగ్గురు వీరవనితులని పేర్కొన్నారు.ఉద్యమానికి వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు, కుల సంఘాలు, బీసీవైఎం పార్టీ అండగా ఉన్నారని, ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారానికి, ఏ మాత్రం వెనక తగ్గమని, ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని,ఇది ఉద్యమం ఆరంభం మాత్రమేనని, ఇది రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం బలవంతపు భూసేకరణ నుండి వెనక్కి పోవాలని కోరారు. జైలు నుంచి విడుదలైన మాణికల శిరీష, కత్తి లలితమ్మ, మాణికల సుజాత మాట్లాడారు. మేము అరెస్ట్ అయిన దగ్గర నుండి మాకు అండగా ఉండి బెయిల్ తీసుకొచ్చి మా విడుదలకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. బీసీవైఎం అధినేత రామచంద్ర యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాపై ఎన్ని కేసులు పట్టినా ఉద్యమం నుండి వెనక్కి తగ్గమని తెలిపారు. మా తాతలు తండ్రుల నుండి మాది పోరాట వారసత్వం అని, సిపిఎం, వామ పక్షాలు అండతో రామకృష్ణాపురంలో ఎన్నో విజయాలు సాధించుకున్నామని అన్నారు. ఈ కేసులో పోలీసులను అర్ధరాత్రి సిపిఎం వాళ్లే ప్రశ్నించారని తెలిపారు. మా పొలాలను, ఇండ్లను ఇండో సోల్ కి ఇచ్చేది లేదని పేర్కొన్నారు.

# సినిమా



## కింగ్‌డమ్ సక్సెస్ మీట్‌లో సత్యదేవ్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూసిన ‘కింగ్‌డమ్’ చిత్రం నేడు థియేటర్లలో అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ నేడు(జూలై 31) విడుదలైన ‘కింగ్‌డమ్’ చిత్రం.. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ ని సొంతం చేసుకుంది.

అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ‘కింగ్‌డమ్’ సినిమా వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకులను మెప్పు పొందుతూ.. షో షోకి వసూళ్లను పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా పాత్రికేయుల సమావేశం నిర్వహించిన చిత్ర బృందం, తమ ఆనందాన్ని పంచుకుంది. సత్యదేవ్ మాట్లాడుతూ.. “కింగ్‌డమ్ కి వస్తున్న స్పందన పట్ల సంతోషంగా ఉంది. సినిమాపై మీరు కురిపిస్తున్న ప్రేమకు కృత్జ్ఞతలు. ఈ చిత్రంతో నా సోదరుడు విజయ్ స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. విజయ్ గెలిస్తే నేను గెలిచినట్లే. సొంతంగా వచ్చి ఏదో సాధించాలి అనుకునే ఎందరికో విజయ్ స్ఫూర్తి. అలాంటి విజయ్ గెలవడం ఆనందంగా ఉంది. నాగవంశీ గారు డేరింగ్ ప్రొడ్యూసర్. అందరూ భయపడే సినిమాలను రిస్క్ చేసి తీస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన వంశీ గారి ధన్యవాదాలు. గౌతమ్ ఈ కథ చెప్పగానే.. ఖచ్చితంగా ఈ సినిమా చేయాలి అనుకున్నాను. బ్రదర్ సెంటిమెంట్ గురించి, ఆర్టిస్ట్ ల పర్ఫామెన్స్ ల గురించి అందరూ పాజిటివ్ గా మాట్లాడుతున్నారు. వంశీ గారు అన్నట్టు.. ఈ సినిమా హాలీవుడ్ ఎక్స్‌పీరియన్స్ ని ఇస్తుంది. కింగ్‌డమ్ ఇచ్చిన ఉత్సాహంతో ప్రేక్షకులకు మరిన్ని మంచి సినిమాలు అందిస్తాను.” అన్నారు.






## తియ్యగా ఉందని ఈ సూపర్ ఫుడ్‌ని తెగ తినేస్తున్నారా..

ఖర్జూరాలు, సహజసిద్ధమైన తీపి, పోషకాల గని. వీటిని “సూపర్ ఫుడ్” అని పిలిచినా ఆశ్చర్యం లేదు. శతాబ్దాలుగా ఎడారి ప్రాంతాల ప్రజల ప్రధాన ఆహారంగా ఉన్న ఖర్జూరాలు, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య స్పృహ ఉన్నవారికి ఇష్టమైనవిగా మారాయి. వాటిలో ఉండే పోషకాలు, ఖనిజాలు, ఫైబర్ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అయితే, వీటిని తినేటప్పుడు చేసే ఒక చిన్న పొరపాటు కడుపు సంబంధిత సమస్యలకు దారితీస్తుందని మీకు తెలుసా?

ఖర్జూరాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:

శక్తినిచ్చేవి: ఖర్జూరాలలో సహజసిద్ధమైన చక్కెరలు %-% గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందించి, అలసటను దూరం చేస్తాయి. అందుకే వ్యాయామం ముందు లేదా తర్వాత, లేదా రోజులో ఎప్పుడైనా శక్తి తగ్గినట్లు అనిపించినప్పుడు ఖర్జూరాలు మంచి ఎంపిక.

జీర్ణక్రియకు సహాయం: ఖర్జూరాలలో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించి, ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాకు తోడ్పడుతుంది.రక్తహీనత నివారణ: ఖర్జూరాలలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచి, రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా గర్భిణులకు, రక్తహీనత ఉన్నవారికి ఖర్జూరాలు చాలా మంచివి.

ఎముకల ఆరోగ్యానికి: మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, కాపర్ వంటి ఖనిజాలు ఖర్జూరాలలో ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి, బోలు ఎముకల వ్యాధి వంటి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి.

గుండె ఆరోగ్యానికి: ఖర్జూరాలలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే, యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

యాంటీఆక్సిడెంట్లు: ఖర్జూరాలలో ఫ్లేవనాయిడ్లు, కెరోటినాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్స్ వంటి వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గించి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షిస్తాయి.

ఖర్జూరాలు తినేటప్పుడు చేసే ఈ ఒక్క తప్పు పొట్టకు చేటు..!

ఖర్జూరాలు ఎంత ఆరోగ్యకరమైనవి అయినా, వాటిని తినేటప్పుడు చాలా మంది చేసే ఒక ముఖ్యమైన పొరపాటు వాటిని కడగకుండా తినడం. ఖర్జూరాలను నేరుగా ప్యాకెట్ నుంచి తీసి తినడం చాలా సాధారణం చూస్తుంటాం. అయితే, ఇది కడుపులో ఇన్ఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉంది.

కారణం ఏమిటి?

ఖర్జూరాలను సేకరించినప్పటి నుంచి ప్యాక్ చేసే వరకు అనేక దశల్లో అవి దుమ్ము, ధూళి, పురుగు మందుల అవశేషాలు, సూక్ష్మజీవులు (బ్యాక్టీరియా, వైరస్‌లు) లేదా ఫంగస్‌లతో కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్రత్యేకించి, వాటిని ఆరుబయట ఎండబెట్టినప్పుడు లేదా సరిగా నిల్వ చేయనప్పుడు ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.

ఖర్జూరాలను కడగకుండా తినడం వల్ల కలిగే కడుపు ఇన్ఫెక్షన్ల వల్ల ఈ కింది లక్షణాలు కనిపించవచ్చు:

కడుపు నొప్పి

వికారం లేదా వాంతులు

అతిసారం (వదులైన విరేచనాలు)

జ్వరం

ఆకలి మందగించడం

పరిష్కారం ఏమిటి?

ఈ సమస్యను నివారించడం చాలా సులువు. మీరు ప్యాక్ చేసిన ఖర్జూరాలను కొనుగోలు చేసినా లేదా బయటి నుంచి కొనుగోలు చేసినా, వాటిని తినడానికి ముందు చల్లటి నీటితో శుభ్రంగా కడగాలి. అవసరమైతే, వాటిని కొన్ని నిమిషాల పాటు నీటిలో నానబెట్టి, ఆ తర్వాత మళ్ళీ శుభ్రంగా కడగాలి. ఇది వాటిపై ఉండే దుమ్ము, మలినాలు, సూక్ష్మజీవులను తొలగించడంలో సహాయపడుతుంది.

ఖర్జూరాల నుంచి పూర్తి ప్రయోజనాలను పొందడానికి, వాటిని పరిశుభ్రంగా తినడం చాలా ముఖ్యం. అలాగే, ఖర్జూరాలలో సహజసిద్ధమైన చక్కెరలు ఎక్కువ కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు పరిమితంగా తీసుకోవాలి. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఖర్జూరాలను తమ ఆహారంలో చేర్చుకునే ముందు వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం మంచిది.

## ఈ పండులో 92 శాతం నీరే.

పుచ్చకాయలో విటమిన్ %ూ%, విటమిన్ %జ%, బీటా కెరోటిన్, లైకోపీన్ లాంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు కూడా ఎక్కువ. ఈ పోషకాలు శరీరంలోని చాలా వ్యవస్థల పనితీరును బాగు చేస్తాయి. ఇది శరీరానికి తేమను అందిస్తుంది.

గుండె ఆరోగ్యానికి బలం

పుచ్చకాయలో ఉండే లైకోపీన్, సిట్రులైన్ లాంటి పోషకాలు గుండెకు రక్షణ ఇస్తాయి. ఇవి రక్తనాళాల ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి, రక్తపోటును అదుపులో ఉంచడంలో సహాయపడుతాయి. దీన్ని తరచూ తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గే అవకాశం ఉంది.

చర్మం, జుట్టు, కళ్ళ ఆరోగ్యానికి..

విటమిన్ %ూ, జ, దీ%6 లాంటివి కొల్లాజెన్ తయారీని పెంచుతాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా ఉంచడమే కాకుండా.. కళ్ళ ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి. వయసు పెరిగే కొద్దీ వచ్చే సమస్యల నుండి రక్షణ ఇస్తాయి.

జీర్ణక్రియజి

ఈ పండులో ఉండే నీరు, పీచు పదార్థం శరీరంలో మల ప్రవాహాన్ని సులభం చేస్తాయి. జీర్ణశక్తిని మెరుగుపరచి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. తరచూ పుచ్చకాయ తినడం జీర్ణ సమస్యలు తగ్గించడంలో సహాయపడుతుంది.



## ఇదెక్కడి ‘టాస్’ కష్టాలు శుభ్మన్ గిల్ భయ్యా..

క్రికెట్‌లో టాస్ గెలవడం అనేది మ్యాచ్ ఫలితంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అందరికీ తెలిసిందే. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో, పిచ్ పరిస్థితిని బట్టి ముందుగా బ్యాటింగ్ చేయడమా లేదా బౌలింగ్ చేయడమా అనే నిర్ణయం చాలా కీలకం. అయితే, భారత టెస్ట్ కెప్టెన్ శుభ్ మన్ గిల్‌కు ఈ ఇంగ్లాండ్ సిరీస్‌లో టాస్ విషయంలో అస్సలు అదృష్టం కలిసి రావడం లేదు. ఆశ్చర్యకరంగా, ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో శుభ్ మన్ గిల్ ఐదు మ్యాచ్‌లలో టాస్‌లను ఓడిపోయాడు. దీంతో అతను ఈ “అవాంఛిత రికార్డు” సాధించిన నాల్గవ భారత కెప్టెన్‌గా నిలిచాడు.

శుభ్ మన్ గిల్‌కు అదృష్టం లేని ఐదో టాస్:

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో శుభ్ మన్ గిల్ వరుసగా ఐదు టాస్‌లను కోల్పోయాడు. ఓవల్‌లో జరుగుతున్న ఐదవ టెస్ట్‌లో కూడా ఇంగ్లాండ్ తాత్కాలిక కెప్టెన్ ఓలీ పోప్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో గిల్ అదృష్టం మళ్ళీ దరిచేరలేదు. ఇది భారత పురుషుల జట్టుకు అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 15వ టాస్ నష్టం కావడం గమనార్హం. ఇలా జరగడానికి గణాంకాల ప్రకారం 32,768లో 1 అవకాశం మాత్రమే ఉంది.

ఈ జాబితాలో చేరిన ఇతర భారత కెప్టెన్‌లు:

శుభ్ మన్ గిల్ కంటే ముందు, మరో ముగ్గురు భారత కెప్టెన్‌లు ఐదు టెస్టుల సిరీస్‌లో అన్ని టాస్‌లను కోల్పోయారు. వారు:

ఇలాలా అమర్‌నాథ్ (1948-49 %జం% వెస్టిండీస్): స్వతంత్ర భారతదేశానికి మొదటి టెస్ట్ కెప్టెన్‌గా లాలా అమర్‌నాథ్, వెస్టిండీస్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో అన్ని టాస్‌లను కోల్పోయారు. ఆ సిరీస్‌ను వెస్టిండీస్ 1-0తో గెలుచుకుంది.

కపిల్ దేవ్ (1982-83 %జం% వెస్టిండీస్): 1983 ప్రపంచ కప్ విజేత కెప్టెన్‌గా కపిల్ దేవ్, తన కెరీర్‌లో వెస్టిండీస్‌తో జరిగిన కఠినమైన సిరీస్‌లో క్లైవ్ లాయిడ్‌కు అన్ని ఐదు టాస్‌లను కోల్పోయారు. ఆ సిరీస్‌లో భారత్ ఒక్క టెస్టు కూడా గెలవలేకపోయింది. సిరీస్ 2-0తో వెస్టిండీస్ వైపు నిలిచింది.

విరాట్ కోహ్లీ (2018 %జం% ఇంగ్లాండ్): 21వ శతాబ్దంలో ఈ అవాంఛిత రికార్డును సాధించిన మొదటి భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ. 2018లో ఇంగ్లాండ్ పర్యటనలో కోహ్లీ అన్ని ఐదు టాస్‌లను కోల్పోయారు. ఆ సిరీస్‌ను భారత్ 4-1తో కోల్పోయింది.

టాస్ ఓడినా ఆత్మవిశ్వాసం కోల్పోని గిల్..

ప్రస్తుత సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలో ఉండటంతో, గిల్ సిరీస్ కోల్పోకుండా ఉండటానికి కృషి చేస్తున్నాడు. టాస్ కోల్పోయినప్పటికీ, గిల్ తన ఆటగాళ్లపై పూర్తి నమ్మకంతో ఉన్నాడు. “మేం మ్యాచ్ గెలిచినంత కాలం టాస్ కోల్పోయినందుకు బాధపడను” అని గిల్ టాస్ వద్ద అన్నాడు. “మేం మంచి స్కోరు సాధించి, మా బౌలర్లకు పని చేయడానికి అవకాశం ఇవ్వాలని చూస్తున్నాం. ఈ సిరీస్‌లో మేం విజయం అంచున ఉన్నాం, ఇప్పుడు ఆ అదనపు కృషి మాత్రమే మిగిలి ఉంది.”

టాస్ అనేది కేవలం ఒక భాగం మాత్రమే అయినప్పటికీ, ఇలా వరుసగా టాస్‌లు కోల్పోవడం జట్టుపై మానసికంగా ప్రభావం చూపవచ్చు. అయినప్పటికీ, శుభ్ మన్ గిల్ సారథ్యంలోని యువ భారత జట్టు ఈ సవాళ్లను అధిగమించి సిరీస్‌ను సమం చేస్తుందో లేదో చూడాలి. చరిత్రను పరిశీలిస్తే, ఐదు టెస్టుల సిరీస్‌లో అన్ని టాస్‌లు ఓడిపోయిన తర్వాత సిరీస్‌ను డ్రా చేసుకోవడం లేదా గెలవడం అనేది చాలా అరుదుగా జరుగుతుంది. 1953లో స్వదేశంలో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ మాత్రమే ఈ అద్భుతాన్ని సాధించింది. శుభ్ మన్ గిల్ జట్టు కూడా అలాంటి చరిత్రను సృష్టించి సిరీస్‌ను కాపాడుకుంటుందో లేదో వేచి చూడాలి.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..